

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 269 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 5 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

# పట్టు కోసం పోరు

- అసెంబ్లీ ఎన్నికలను తలపించే విధంగా అభ్యర్థుల ప్రచారం
- జీహెచ్ఎంసీ శివారు మున్సిపల్ ఎన్నికలపై పార్టీల దృష్టి
- గెలుపే లక్ష్యంగా నేతల వ్యూహ ప్రతివ్యూహాలు
- మూడు జిల్లాల పరిధిలో మొత్తం 11 మున్సిపాలిటీలు ఎన్నికలు







## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

- ఇప్పటికే మణిపూర్ సీఎంగా యుమ్నం ఖేంచంద్‌ను బీజేపీ ప్రకటించిన సంగతి తెలిసిందే
- దాదాపు ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలనను ఉపసంహరించుకుంది
- ఈశాన్య రాష్ట్రంలో రాజ్యాంగ ప్రక్రియను అధికారికంగా పునరుద్ధరించాలని హోం మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ

## కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి



- అందరికీ సంక్షేమ పథకాలు
- కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం
- మిర్యాలగూడ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- హాజరైన మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్

హైదరాబాద్

గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మీ జాతికి పిత కావచ్చన్న ఆయన మీ జాతితో ప్రజలకు ఏం పని? అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. - మిగతా3లో




## క్యాన్సర్ మరణశాసనం కాదు
## శరీరం చెప్పే మాట వినాలి

- కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం
- వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ వ్యాధులు
- ముందస్తు గుర్తింపుతోనే నివారణ సాధ్యం
- కిమ్స్ ఆసుపత్రి కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి

హైదరాబాద్

“క్యాన్సర్ వ్యాధి అనేది దేవుడు ఇచ్చిన శాపం కాదు. అది మన జీవన విధానంలో మనతోనే మొదలువుతుందన్నారు“ పద్మవిభూషన్, మెగాస్టార్ చిరంజీవి. బుధవారం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. - మిగతా3లో




## ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

- ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ
- డోక్లాం వివాదం సమయంలో మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని ఆరోపణలు
- ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయి
- “ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో వ్యవసాయ, పాడి రంగాలకు పూర్తి రక్షణ

- ఇండియా-యూఎస్ డీల్‌లో సుంకాలు 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతాయ్
- మేక్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియాలను ప్రమోట్ చేయడానికి వీలు కల్పిస్తుంది కూడా



## బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి

- సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటన
- మహబూబ్‌నగర్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరు
- హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు నోరు మెదపట్లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారి తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరయ్యారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వీరులకు నమస్కరిస్తున్నానని తెలిపారు. కొన్ని వర్గాలను సంతృప్తపరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. - మిగతా3లో

## బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు

- ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ
- ఓటర్ల జాబితా సవరణపై సర్వోన్నత న్యాయస్థానంలో హైడ్రామా
- ధర్మాసనం ముందు స్వయంగా వాదించిన ముఖ్యమంత్రి



# ఆడబిడ్డను ఆశీర్వదించండి







**11వార్డును ప్రగతి పథంలో నడిపిస్తా.!**

**రామాయంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**రామాయంపేట మున్సిపల్ ఎన్నికల వేళ 11వ వార్డులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. స్వాతంత్ర అభ్యర్థి గుడాల సునీత లింగం ఇంటింటా తిరుగుతూ హృదయాలను గెలుచుకుంటున్నారు. "ఆడబిడ్డను ఆశీర్వదించండిడ11వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా"అంటూ ప్రజలను మనస్ఫూర్తిగా కోరుతున్నారు.బుధవారం ఆమె తన వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ,పరిష్కారానికి భరోసా ఇస్తూ ముందుకు సాగారు. ప్రజల మీద ఉన్న ప్రేమ, పట్టుదలే తన బలం అని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గుడాల సునీత లింగం మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి ఒకసారి అవకాశం ఇస్తే..11వ వార్డును ప్రగతి పథంలో నిలిపే బాధ్యత నాదే"అని హామీ ఇచ్చారు. తాగునీరు,డ్రైనేజీ,రోడ్లు,పారిశుధ్యం వంటి మౌలిక వసతులతో పాటు మహిళలు,యువత,వృద్ధుల సంక్షేమమే తన లక్ష్యమని తెలిపారు.తన వార్డులో ఉన్న ప్రతి సమస్యను తెలుసుకొని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్**






**మేడ్చల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** :కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పార్టీ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.బుధవారం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం,రాజ బొల్లారం తండా ఘనాపూర్ రావల్కోల్ సోమారం ఎల్లంపేట వార్డులలో ఎన్నికల ప్రచారంలో ఎలక్షన్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని ఓట్లు అడుగుతున్నారని అన్నారు.ప్రజల ఓట్లతోని గెలిచి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నాడని ఎమ్మెల్యే మల్లారెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు.త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని అన్నారు.రేషన్ కార్డు వినియోగదారులకు సన్న బియ్యం అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రావల్కోల్ వార్డులో వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు రవి ముదిరాజ్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి,బాల్ రెడ్డి,ఉదండపురం సత్య నారాయణ సంతోష్ గౌడ్,రామన్నగారి రఘు గౌడ్ మణికంఠ,కౌడె మహేష్,శేఖర్ గౌడ్ రామస్వామి రంజిత్ పానుగంటి మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగాల్‌ను టార్గెట్ చేస్తున్నారు



"ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మా రాష్ట్ర ప్రజలను ఎస్ఐఆర్ పేరుతో అణిచివేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారని, ఎస్ఐఆర్ ప్రక్రియ కేవలం తమ రాష్ట్రంలో అసలైన ఓటర్లను తొలగించడానికే ఉపయోగపడుతోందని ఆరోపించారు. బంగాల్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియపై ఆమె సుప్రీంకోర్టు వేదికగా వాదనలు వినిపించారు. బుధవారం జరిగిన విచారణలో ఆమె స్వయంగా ధర్మాసనం ముందుకు వచ్చి మాట్లాడారు. ఆమె విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, కేంద్ర ఎన్నికల సంఘానికి, బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 9వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి ఇలా నేరుగా కోర్టులో వాదనలు వినిపించడం అత్యంత అరుదైన విషయం.

బంగాల్‌నే టార్గెట్ చేశారు!

"బంగాల్‌ను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేశారు. అసోం రాష్ట్రంలో ఎస్ఐఆర్ కోసం ఏ నిబంధనలు పాటించారు? అక్కడ పాటించిన ప్రమాణాలను ఇక్కడెందుకు పాటించడం లేదు? మాకు ఎక్కడా న్యాయం జరగడం లేదు. ఇప్పటికే ఎన్నికల సంఘానికి నేను ఆరు లేఖలు రాశాను. అయినా స్పందన లేదు" అని ఆమె ధర్మాసనానికి వివరించారు. విచారణ ముగిసే సమయంలో, తన వాదనలు వినిపించే అవకాశం ఇచ్చినందుకు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలిపారు.

### 1.36 కోట్ల మందికి నోటీసులు

మమత తరపున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ కోర్టుకు గణాంకాలను సమర్పించారు. "రాష్ట్రంలో 'లాజికల్ డిస్క్రిపెన్సీ' లేదా సాంకేతిక లోపాల పేరుతో ఏకంగా 1.36 కోట్ల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారు. తల్లిదండ్రుల పేర్లలో చిన్న చిన్న తేడాలు ఉన్నాయని, వయసు వ్యత్యాసం తక్కువగా ఉందనే సాకుతో ఓట్లు తొలగిస్తున్నారు. ఫిబ్రవరి 14తో ఈ ప్రక్రియ ముగుస్తుంది. తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రజలకు సమయం లేదు. ఇది కోట్లాది మంది ఓటు హక్కును హరించే ప్రమాదం ఉంది" అని దివాన్ వాదించారు.

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై స్పందించింది. "ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. అర్హులైన, నిజమైన ఓటర్ల పేర్లు జాబితాలో కచ్చితంగా ఉండాలి. ఏ ఒక్క అమాయక పౌరుడి పేరు జాబితా నుంచి తొలగించకూడదు. బంగాలీ మాండలికం వల్ల ఓటర్ల స్పెల్లింగ్‌లో తేడాలు రావడం సహజం. దాన్ని సాకుగా చూపి ఓట్లు తొలగించకూడదు" అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈసీ తీరుపై మమత మరిన్ని ఆరోపణలు చేశారు. "బతికున్న మనుషులను ఈసీ అధికారులు చనిపోయినట్లుగా రికార్డుల్లో చూపిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ కోసం ఆధార్ కార్డును అనుమతించడం లేదు. ఇతర పత్రాలు అడుగుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు" అని ఆమె ధర్మాసనానికి తెలిపారు.

### ఈసీ ఎదురుదాడి

ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదనలు వినిపిస్తూ, "ఎస్ఐఆర్ పర్యవేక్షణ కోసం మమతా బెనర్జీ ప్రభుత్వం తగినంత మంది అధికారులను ఇవ్వడం లేదు. ఎస్‌డీఎం స్థాయి అధికారులను కేవలం 80 మందినే ఇచ్చారు. ఎక్కువగా అంగన్‌వాడీ కార్యకర్తలను, కింది స్థాయి సిబ్బందిని కేటాయించారు" అన్నారు. దీనిని మమత ఖండించారు. ఈసీ అడిగినవన్నీ సమకూర్చామని బదులిచ్చారు. గతంలోనూ మమత బెనర్జీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు రాసిన లేఖలో తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇప్పుడు జరుగుతున్న ప్రక్రియ ప్రణాళికా రహితంగా ఉందని, దీనివల్ల భారీగా ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ఇది ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

**ఢిల్లీ:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ.. కేంద్ర హోంశాఖ గెజిట్ విడుదల చేసింది. ఇప్పటికే మణిపూర్ సీఎంగా యుమ్నం ఖేంచంద్‌ను బీజేపీ ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు ఏడాది తర్వాత రాష్ట్రపతి పాలనను ఉపసంహరించుకుంది. ఈశాన్య రాష్ట్రంలో రాజ్యాంగ ప్రక్రియను అధికారికంగా పునరుద్ధరించాలని హోం మంత్రిత్వ శాఖ ఇవాళ నోటిఫికేషన్ జారీ చేసింది. మణిపూర్‌లో మెయితీ-కుకీ తెగల మధ్య ఘర్షణలు.. హింసాత్మక పరిస్థితులు ఏడాదిన్నరపాటు కొనసాగాయి. ఈ అల్లర్లలో 260 మందికి పైగా మృతి చెందగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ మధ్యలో సీఎం రాజీనామా చేయాలనే డిమాండ్ తెర మీదకు వచ్చినా.. అలాంటిదేం జరగలేదు. చివరకు.. 2025 ఫిబ్రవరి 13న బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి రాష్ట్రపతి పాలన కొనసాగుతుండగా.. తాజాగా మణిపూర్‌కు కొత్త సీఎంగా బీజేపీ నేత, రాష్ట్ర ఖేమ్‌చంద్ సింగ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మణిపూర్‌లో గత ఏడాది నుంచి ముఖ్యమంత్రి పదవి ఖాళీగా ఉంది. మాజీ సీఎం ఎన్. బీరెన్ సింగ్ రాజీనామా చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ అస్థిరత నెలకొంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు బీజేపీ హైకమాండ్ కొత్త నాయకత్వాన్ని ఎంపిక చేయాలని నిర్ణయించింది. ఈమేరకు బీజేపీ సీనియర్ నేత, మాజీ అసెంబ్లీ స్పీకర్ ఖేమ్‌చంద్ సింగ్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. అనుభవం, విశ్వసనీయత ఉండటంతో పాటు, ప్రజలతో అనుబంధం కూడా బలంగా ఉండడంతో సీఎం బాధ్యతల్ని ఖేమ్‌చంద్ సింగ్‌కు అప్పగించేందుకు పార్టీ అధిష్టానం మొగ్గు చూపింది.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌తో వ్యవసాయ, పాడి రంగాలకు పూర్తి రక్షణ



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వ్యవసాయం, పాడి వంటి రంగాలకు పూర్తి రక్షణ లభిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూశ్ గోయెల్ బుధవారం లోక్‌సభకు తెలిపారు. ముఖ్యంగా ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత వస్తువులపై అమెరికా సుంకాలు గతంలో ఉన్న 50 శాతం నుంచి ఏకంగా 18 శాతానికి తగ్గుతాయని చెప్పారు. ఇతర పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌పై యూఎస్ విధించిన సుంకాలు తక్కువగానే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.భారత్, అమెరికా ఆర్థిక వ్యవస్థలు ఒకదానికొకటి పూరకంగా (కాంప్లిమెంటరీ ఎకనామీస్) ఉన్నాయని పీయూశ్ గోయెల్ అన్నారు. 'భారత్ వికసిత్ భారత్ మార్గంలో ముందుకు సాగుతున్న తరుణంలో ఇంధనం, విమానయానం, డేటా సెంటర్లు, అణు ఇంధనం వంటి రంగాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవడం చాలా ముఖ్యం. అయితే ఈ రంగాల్లో అమెరికా అగ్రగామిగా ఉంది. కాబట్టి ఈ రంగాల్లో వాణిజ్య అవకాశాలపై మనం దృష్టి పెట్టాలి. వాస్తవానికి దీని వల్ల మన కొనుగోళ్లు పెరుగుతాయి. అదే సమయంలో మన ఎగుమతులు కూడా విస్తరిస్తాయి' అని పీయూశ్ గోయెల్ అన్నారు. ప్రస్తుతం ఇరుదేశాలు ట్రేడ్ డీల్‌లోని సంకేతిక ప్రక్రియలను పూర్తి చేసే పనిలో ఉన్నాయని, త్వరలోనే ఈ ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు.

"గత ఏడాది కాలంగా ఇరుపక్షాల మధ్య వివిధ స్థాయిల్లో లోతైన చర్చలు జరిగాయి. ఇరుదేశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొన్నాం. ముఖ్యంగా వ్యవసాయం, పాడి పరిశ్రమల ప్రయోజనాలను విజయవంతంగా కాపాడగలిగాం. 2026 ఫిబ్రవరి 2న ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు ద్వైపాక్షిక, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై టెలిఫోన్ ద్వారా చర్చలు జరిపారు. దీని తర్వాత ట్రంప్ భారత ఉత్పత్తులపై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి మన దేశంపై విధించిన సుంకాలు, ఇతర అనేక పోటీ దేశాలపై యూఎస్ విధిస్తున్న సుంకాల కంటే చాలా తక్కువ అని నేను నొక్కి చెబుతున్నాను. ఈ ఒప్పందం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ), పారిశ్రామిక వేత్తలకు, నైపుణ్యం కలిగిన కార్మికులకు కొత్త అవకాశాలు లభిస్తాయి. అంతేకాదు ఇది అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తెస్తుంది. తద్వారా మేక్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా, ఇన్నోవేటివ్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్ అనే మన లక్ష్యాలు సాకారం చేయడంలో ఈ డీల్ చాలా తోల్పడుతుంది. భారతదేశాన్ని ఇది ఆత్మనిర్భర్‌గా (స్వయం సమృద్ధిగా) మారుస్తుంది."

### ఇంధన భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత

భారతీయులకు ఇంధన భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని గోయెల్ స్పష్టం చేశారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇంధన వనరులను వైవిధ్యపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. భారత విమానయాన, అణు రంగాలకు సంబంధించిన గూడ్స్ అవసరం భారత్‌కు ఉందని, ఈ విభాగాల్లో అమెరికా మనకు కీలక భాగస్వామి అని ఆయన అన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం భారత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక, నిర్మాణాత్మక ఒప్పంద భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో మరో ముందడుగు అని పీయూశ్ గోయెల్ అభిప్రాయపడ్డారు. వికసిత్ భారత్ 2047 దిశగా ఇది మన ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తుందని అన్నారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న దృఢమైన సంబంధాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్నారు. ప్రస్తుతం ఇరుదేశాలు ఉమ్మడి శ్రేయస్సు కోసం కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## ముంబై-పూనే ఎక్స్‌ప్రెస్ వేపై 12 కి.మీ ట్రాపిక్ జామ్.. 18 గంటలుగా నిలిచిన ట్రాఫిక్

ముంబై-పూనే ఎక్స్‌ప్రెస్ వేపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మంగళవారం సాయంత్రం నుంచి వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి. దాదాపు 12 కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. మొత్తం 18 గంటలుగా తమ వెహికల్స్ ఆగిపోయినట్లు వాహనదారులు చెబుతున్నారు. ముంబై-పూనే ఎక్స్‌ప్రెస్ వేపై, రాయ్‌ఘడ్ జిల్లాలోని, ఖండాలా ఘాట్ వద్ద మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక గ్యాస్ ట్యాంకర్ బోల్తా పడింది. అందులోంచి గ్యాస్ కొద్దిగా లీకైంది. అది ప్రమాదకర ప్రొపైలైన్ గ్యాస్. అది లీకై, మంటలు అంటుకున్నా, పేలిపోయినా చాలా ప్రమాదకరం. అందుకే వెంటనే స్పందించిన అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ఆ దారిలో వాహనాల్ని నిలిపివేశారు. దీంతో రోడ్డుపై వాహనాలు క్రమంగా నిలిచిపోతూ వచ్చాయి. ఘటనా స్థలానికి ట్రాఫిక పోలీసులతోపాటు ఎమర్జెన్సీ బృందాలు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అలాగే బీపీసీఎల్ బృందం కూడా పని చేస్తోంది. అది ప్రమాదకర గ్యాస్ కావడంతో ఆ ట్యాంకర్‌ను అంత సులభంగా అక్కడినుంచి తరలించడానికి వీల్లేదు. పైగా అది లీకవుతోంది. ఈ నేపథ్యంలో ముందుగా వాహనం నుంచి గ్యాస్ తొలగిపోయేలా చూస్తున్నారు. బుధవారం ఉదయానికి 50 శాతం గ్యాస్ తొలగించారు. ఇంకా గ్యాస్ తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో 12 కిలోమీటర్ల మేర, 18 గంటలకు పైగా వాహనాలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందులోనూ బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లారీలకు సంబంధించిన డ్రైవర్లు, క్లీనర్లు వంటి వాళు రోడ్లపైనే వంట చేసుకుంటున్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ కు ఘనస్వాగతం పలికిన తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు బాధ్యతలు స్వీకరించిన మొదటి సారి రాష్ట్రానికి రావడం ఆనందంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున శంషాబాద్ విమానాశ్రయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టులో నితిన్ నబీన్‌కు ఘన స్వాగతం పలికారు. అంతేకాకుండా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ. ప్రజలు బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో పార్టీ బలంగా ఉందని,రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమన్నారు. నూతన జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సారధ్యంలో పార్టీ బలోపేతమై దేశవ్యాప్తంగా బీజేపీ కాషాయజెండాను ఎగురవేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా రుణమాఫీ,వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు ఆదివాసీలు బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. భారీ జనసమీకరణతో పండుగ వాతావరణంలో కోలాహలంగా డప్పు,వాయిద్యాల మధ్య జాతీయ అధ్యక్షునికి ఘన స్వాగతం పలకడం అందరినీ ఆకర్షించింది.

# నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**జగిత్యాల,ఫిబ్రవరి04(సూర్యరేఖ) :**నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజయ్ కుమార్ మాట్లాడుతూ..నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే యావర్ రోడ్డు వెడల్పుకు కట్టుబడి ఉన్నానని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వివరించారు. గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని,ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నా అని అన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 2023 డిసెంబర్ 7 కన్నా ముందు మొదలు పెట్టి తర్వాత పూర్తి చేసిన పనులకు పెండింగ్ బకాయిలు ప్రజా ప్రతినిధులు,కాంట్రాక్టర్ లకు చెల్లించడం జరిగిందన్నారు. జగిత్యాల పట్టణంలో ఎక్కడా చూసిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రూ.కోటితో ఎల్ఎల్ గార్డెన్ దగ్గర చేపట్టిన పనులకు సీనియర్ నాయకులు అడ్డం పడ్డారన్నారు. కోర్టులో కేసు వేశారని,సొంత లాభం కాదు పట్టణ అభివృద్ధి కోసం పని చేసి,అందరి పెండింగ్ బకాయిలు అందేలా చొరవ తీసుకున్నానన్నారు. ముఖ్యమంత్రి చొరవతో రూ.62.5 కోట్ల యుఐడిఎఫ్ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నిధులు జగిత్యాల పట్టణానికి తీసుకురావడం జరిగిందన్నారు. హరిని ఎంటర్ప్రైజెస్ రూ.7 కోట్ల 3 లక్షలు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు టెండర్ వేశారని,అతను జీవన్ రెడ్డి అనుచరులు అని అందరికీ తెలుసన్నారు. కానీ పట్టణ అభివృద్ధి ముఖ్యం,కాంట్రాక్టర్ల గురించి ఆలోచన నాకు అవసరం లేదన్నారు. కాంగ్రెస్ లో కలిసి పనిచేస్తూ బిఆర్ఎస్ను గత ప్రభుత్వాన్ని ఎన్నడు విమర్శించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేసి రూ.235 కోట్ల ఆసుపత్రి జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందన్నారు. పక్క జిల్లాలకు నూతన ఆసుపత్రి వచ్చిందా అని విలేకరులను ప్రశ్నించారు. మెడికల్ కాలేజీకి రూ.41 కోట్ల పెండింగ్ బకాయి నిధులు మంజూరు చేయగా నేడు త్వరితగతిన పనులు జరుగుతున్నాయి మెడికల్ కాలేజీ నర్సింగ్ కళాశాలతో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగం గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటున్నానన్నారు. ప్రజల ప్రేమతో నా గెలుపు సాధ్యమైందన్నారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యిందన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి వద్ద స్థలం విషయంలో పెండింగ్ లో ఉందన్నారు. ముఖ్యమంత్రి రూ.5 కోట్ల ఎస్డిఎఫ్ నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వంలో కలిసి పని చేయని నియోజకవర్గాలకు మంజూరు కాలేదనీ జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. యావర్ రోడ్డు విస్తరణ విషయంలో పెట్రోల్ బంక్ విషయంలో నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. యావర్ రోడ్డు ధర్మపురి రోడ్డులో రెసిడెన్షియల్ జోన్ లకు కమర్షియల్ నిర్మాణాలు అనుమతులు ఎవరి హయంలో ఇచ్చారో ప్రజలకు తెలుసు అని పరోక్షంగా జీవన్ రెడ్డిని విమర్శించారు. 2021 లో యావర్ రోడ్డును 100 ఫీట్ ల రోడ్డు గా చేసి జోన్ల మార్పు చేయటం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయాలి. ఇలా అభివృద్ధి అటంకం కల్గిస్తే ప్రజలు ఊరుకోరని యావర్ రోడ్డు లో ప్రభుత్వ స్థలాలు 100 ఫీట్లు వెడల్పు చేయటం జరిగిందన్నారు. యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్






పార్టీకి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. నేను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రిని నిధుల కోసం కలిస్తే బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు నానా హైరానా చేసి నా ఇల్లు హాస్పిటల్ పై దాడి చేశారు. కనీసం వివరణ కూడా కోరలేదన్నారు. అనర్హత కు స్పీకర్ దగ్గర పిటిషన్ వేశారు అన్నారు. బి అర్ ఎస్ పార్టీ కి మొన్నటి వరకు నెలకు 5వేల పార్టీ ఫండ్ కూడా ఇచ్చాను. నన్ను ఎన్ని విమర్శించినా..రాష్ట్ర బిఆర్ఎస్ అధిష్టానాన్ని ఎన్నడూ విమర్శించలేదన్నారు. జగిత్యాల ప్రజల సంక్షేమం అభివృద్ధి నాకు ముఖ్యమన్నారు. నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం తో కలిసి పని చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా అన్నారు.

# ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తా

మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకం వివాదం చెలరేగిన వేళ ప్రధాని నరేంద్ర మోదీకి స్వయంగా ఆ బుక్‌ను అందజేస్తానని వెల్లడించారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ. 2020లో భారత్–చైనా సరిహద్దు వివాదం సమయంలో ప్రధాని మోదీ తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని మండిపడ్డారు. డోక్లాం ప్రతిష్టంభన బాధ్యతను అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణెపైకి నెట్టేశారని విమర్శించారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో రాహుల్ మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో మోదీ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ఆ సమయంలో రాహుల్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణె రాసిన బుక్‌ను చేతిలో పట్టుకున్నారు. చైనా దురాక్రమణపై భారత సైన్యం మాజీ అధిపతి ఎంఎం నరవణె రాసిన బుక్‌ను ప్రధాని మోదీకి అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ పుస్తకంలోని విషయాలు లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నిజాలను వెల్లడిస్తాయన్నారు.

“ఈ బుక్ అసలు లేదని, స్పీకర్, కేంద్ర ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. దేశంలోని ప్రతి యువకుడు ఈ పుస్తకం ఉందని గమనించాలి. లద్దాఖ్‌లో ఏం జరిగిందో నరవణె పూర్తి వివరాలను ఈ బుక్‌లో రాశారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన బుక్ భారత్‌లో ప్రచురించడానికి ప్రభుత్వం అనుమతించడం లేదు. ఈ బుక్ విదేశాల్లో ప్రచురితమైంది.“ అని రాహుల్ స్పష్టం చేశారు.

“ప్రధాని మోదీ బుధవారం లోక్‌సభకు వస్తారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే మోదీకి సభకు వస్తే నేను నేరుగా వెళ్లి ఆయనకు నరవణె రాసిన పుస్తకాన్ని ఇస్తాను. తద్వారా ఆ పుస్తకాన్ని చదివి మోదీ నిజాలను తెలుసుకుంటారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ నరవణె రాసిన బుక్ లద్దాఖ్‌లో జరిగిన ఘటనలను వివరిస్తుంది. దీనిని ముఖ్యంగా దేశంలోని యువత చదవాలి. కైలాష్ రిడ్జ్ ప్రాంతంలో చైనా దళాలు, వారి ట్యాంకుల మోహరింపు గురించి ఈ బుక్‌లో నరవణె హైలెట్ చేశారు. “

చైనా ట్యాంకులు కైలాష్ రిడ్జ్ వద్దకు చేరుకున్నప్పుడు అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణె వెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సంప్రదించారని రాహుల్ తెలిపారు. అప్పుడు నరవణెకు రాజ్‌నాథ్ సరైన సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. ఆ తర్వాత నరవణె విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను సంప్రదించారని, అప్పుడూ స్పష్టమైన స్పందన రాలేదన్నారు. ఆ తర్వాత రాజ్‌నాథ్ టాప్ (ప్రధాని మోదీని ఉద్దేశించి)ను అడుగుతానని చెప్పారని ఆరోపించారు. చైనా బలగాలు భారత భూభాగంలోకి ప్రవేశించినప్పటికీ, స్పష్టమైన అనుమతి లేని పక్షంలో భారత బలగాలు కాల్పులు జరపకూడదనేది ఆ సమయంలో టాప్ నుంచి అందిన స్టాండింగ్ ఆర్డర్ అని రాహుల్ ఆరోపించారు. “చైనా బలగాలు భారత భూభాగంలోకి వచ్చినా, తమ అనుమతి లేకుండా వారిపై కాల్పులు జరపకూడదని ‘టాప్‘ స్టాండింగ్

## దామరగిద్ధలో నాయిస్ ఎఫ్ పీఓ వాటర్ సంస్థ ఏర్పాటు

**దామరగిద్ద,ఫిబ్రవరి04(సూర్యరేఖ) :** నాయిస్ ఎఫ్ పీఓ ను వాటర్ సంస్థ దామరగిద్దలో నెలకొల్పడం చాలా గర్వించదగ్గ విషయమని దామరగిద్ద సర్పంచ్ అద్దం కంకిరెడ్డి అన్నారు. రైతులకు మూడు సంవత్సరాల నుండి ప్రకృతి వ్యవసాయం నేర్పిస్తూ వారికి అవసరమైన సామాగ్రిని సమకూరుస్తూ ప్రకృతి వ్యవసాయంలో ఆర్గానిక్ వ్యవసాయంలో భాగంగా మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ బుధవారం దామరగిద్ద మండలంలో 14 గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం నడుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆక్సిస్ బ్యాంక్ ప్రోగ్రాం మేనేజర్ రంజిని సేన్,ముంబై మహారాష్ట్ర జనరల్ మేనేజర్ ప్రేరణ మోహింతే,ముంబై ఢిల్లీ వాటర్ సంస్థ రీజినల్ ప్రొడ్యూసర్ ఈశ్వర్,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరమేశ్వరుని అశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి




**దామరగిద్ద,ఫిబ్రవరి04(సూర్యరేఖ) :** పరమేశ్వరిని అశీసులతో ప్రజలంతా కరుణ కటాక్షంలతో ఉండాలని మద్దెలబిడ్ గ్రామలో ఉరడమ్మా కాలానికి చెందిన గురు స్వామి సాయిరెడ్డి అన్నారు. శివ స్వాములు దీక్షలో భాగంగా పాదయాత్రగా ఊరేగింపు సుమారు 100 స్వాముల పరమేశ్వరిని పాదాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివదీక్ష గురు స్వామి శివశంకర్ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## నిలబెట్టి గొంతు కోశారు.. బిఆర్ఎస్ పెద్దలు

**రెండు కోట్ల అవినీతిపరుడు అని చెప్పి అతనికి మళ్లీ సీటు..**
**24 సంవత్సరాల నుండి పార్టీకి సేవ..మిగిలింది ఆవేదన వెన్నుపోటు నమ్మకద్రోహం**
**ఎల్లవేళలా మీ సన్నిధిలో ఉంటూ సేవలందిస్తాను..**
**కుట్రకు బలైన మా కుటుంబం మీ సేవకు సిద్ధం..**
**డబ్బు లేదని పార్టీ పెద్దల మోసం..మోసగాళ్లకు మా ఉసురు తగులుతుంది**
**కన్నీళ్లు పెట్టిన ఆడపడుచు..**




**రామయంపేట్, ఫిబ్రవరి04 (సూర్యరేఖ)** పార్టీ టికెట్ ఇస్తాము ప్రచారం చేసుకోండి అని నిలబెట్టి మా కుటుంబం గొంతు కోశారని బిఆర్ఎస్ నాయకుడు చింతల రాములు భార్య బలమని కన్నీళ్లు పెట్టుకున్నారు. బుధవారం రామాయంపేట ఆయన సొంత గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...గత 24 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పుట్టిన నాటి నుండి నేటి వరకు ఆ పార్టీకి సేవ చేస్తూ ఉన్న తనకు ఏనాడు కూడా ఏ పదవిని ఇవ్వకుండా ప్రతిసారి ఎన్నికల్లో ఇస్తామని,మాట ఇచ్చి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఐదో వార్డ్ నుండి గత 15 రోజుల నుండి నీవే బిఆర్ఎస్ అభ్యర్థివని ప్రచారం చేసుకోమని..ప్రచారం చేసుకున్న తర్వాత ఇప్పుడు టిక్కెట్ ఇచ్చిన అభ్యర్థి కొన్ని రోజుల ముందు టిఆర్ఎస్ కార్యాలయంలో రెండు కోట్ల రూపాయల అవినీతి చేశాడని ప్రెస్ మీట్ లో మాట్లాడిన నాయకులే ఈ రోజు తన స్థానంలో అతనికి టికెట్ కేటాయించి తనను బజారుపాలు చేశారని బోరుమన్నాడు. గతంలో కూడా తనను 2021 నుండి మభ్యపెడుతూ సర్పంచ్ పదవి కేటాయిస్తామని అప్పుడు మళ్ళీ ఇతరులకు ఇవ్వడం గత ఎన్నిక మున్సిపల్లలో కూడా కోఆప్షన్ సభ్యుడు ఇస్తామని పక్కకు జరిపించారన్నారు. అనుభవం ఉండాలని ఇలా తనను ఎన్నో రకాలుగా మభ్యపెట్టి మోసం చేసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు అవినీతిపరుడై పేరు చెప్పిన అతనికి తన టిక్కెట్ ఇవ్వడం ఏంటని ఆయన ప్రశ్నించారు. వీరిపై విశ్వాసంతో మా సతీమణితో కూడా నామినేషన్ వేయించి 15 రోజులుగా ఐదో వార్డ్ మొత్తం కూడా ప్రచారం చేసుకోవడం జరిగిందన్నారు. కుటుంబం అంతా కలిసి తమకు అనుకూలంగా మార్చుకున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ప్రచారం చేయమని,ఇప్పుడు వేరే వారికి ఇవ్వడం వల్ల తాను కొత్త గుర్తుతో రంగంలోకి పోవాల్సి వస్తుందన్నారు. ఈ మోసగాళ్ల పార్టీ నుండి తాను తప్పుకుంటున్నానని కానీ మీరు చేసిన మోసానికి ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నాను అన్నారు. ఐదో వార్డ్ ఓటర్లు తనను కరుణించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మోసపోయిన వాడిని కనీసం మీ ఓట్లతో ఓదార్చాలని ఆయన కోరుకుంటున్నాడు. ఎల్లప్పుడూ మీ సన్నిధిలోనే ఉంటూ అహర్నిశలు సేవలు చేస్తానని,ఇప్పుడు గుర్తు మారిన చపాతి రోల్ గుర్తుకే ఓటు వేయాలని ఆయన కోరుకున్నాడు.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ ప్రాధాన్యత





## అదనపు ఎస్సై నూనె శ్రీనివాస్

**మందమర్రి,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**ప్రజా శ్రేయస్సును కాపాడటం, నేరాలను నిరోధించడం శాంతి భద్రతలను నిర్వహించడమే పోలీసుల ప్రథమ ప్రాధాన్యత అని అదనపు ఎస్సై నూనె శ్రీనివాస్ అన్నారు.బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో పోలీసు బృందం"పబ్లిక్ అవేర్నెస్"కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్ఐ శ్రీనివాస్,ఎస్ఐ మల్లేష్, లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... అప్రమత్తతే రక్షణ కవచం అని,ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల యువత,వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలపకూడదని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని,గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వేధింపులకు గురయ్యే మహిళలు భయపడకుండా పోలీసుల సహాయం తీసుకోవాలని,షీటీమ్స్ నంబరు 100కు కాల్ చేయాలని తెలిపారు. పోలీసులు ప్రజలకు స్నేహంగా ఉంటారని శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా బ్లూకోల్ట్ సిబ్బంది చైతన్య,మహేందర్,హోంగార్డ్ శ్రావణ్ కుమార్ ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు పోలీసులు స్వయంగా వీధుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం కప్ కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలి

**రాజేంద్రనగర్ మండల తహశీల్దార్**
**బీ.రాములు, మండల విద్యాధికారి శంకర్ రాథోడ్**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** సీఎం కప్ కార్యక్రమంతో ఎంతో మంది క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చని రాజేంద్రనగర్ మండల తహశీల్దార్ బీ.రాములు,మండల విద్యాధికారి శంకర్ రాథోడ్,లు అన్నారు.సీఎం కప్ రాజేంద్రనగర్ నియోజకవర్గం స్థాయి టోర్నమెంట్ నిర్వాహణలో భాగంగా రాజేంద్ర నగర్ గండిపేట్,శంషాబాద్ మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు రాజేంద్రనగర్‌లో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపడుతున్న సీఎం కప్ కార్యక్రమంతో క్రీడాకారులను ప్రోత్సహించవచ్చని అన్నారు. అందుకు క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనవచ్చని వివరించారు.ఈ నెల 7వ తేదీన తాలూకా స్థాయి టోర్నమెంట్, ఎంపికల ప్రక్రియలు ఉండనున్నాయన్నారు.ఈ మేరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారు ఆధార్ కార్డుతో శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఉదయం 9 గంటలలోపు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్,జోనల్ ఇన్చార్జి కె.గాంగ్య నాయక్ జోత్స్న,పుష్పలత పాఠశాల పీడీ జోనల్ ఇంచార్జ్ కె.గాంగ్య నాయక్ సుధాకర్ రెడ్డి,రంగారెడ్డి, బాలస్వామి రెడ్డి,జ్యోతి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**
**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**జగిత్యాల :** మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు.రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.ఇందులో జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ బుధవారం జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి కె. రాము, కలెక్టరేట్ ఏవో హకిమ్, ఈడిఎం మమత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
**సోషల్ జస్టిస్ డే వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**జగిత్యాల :** సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందనిజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం సమాజం లోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేల పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడం తోపాటు ఫిబ్రవరి 4, నాడు సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు.మహనీయులు, పెద్దలు సూచించిన విధంగా సమసమాజ స్థాపనకు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరు రాజ్యాంగ పరంగా మరియు చట్ట పరంగా లభించే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సామజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవ ప్రదమైన జీవనం సాధ్యమౌతాయని తెలిపారు.

# టీపీసీసీ మహేష్ గౌడ్ పై జనసేన ఆగ్రహం

**మా పార్టీకి ప్రాంతీయ విభేదాలు అంటగట్టొద్దు**
**జనసేన హెచ్చరిక**



**రాయికల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ):** జనసేన పార్టీకి ప్రాంతీయ విభేదాలు అంటగట్టడం మానుకోవాలని జనసేన పార్టీ నాయకులు హెచ్చరించారు.బుధవారం ఈ మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జరిగిన ప్రెస్ మీట్ లో సమావేశాన్ని నిర్వహించారు.ఈ మేరకు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పై విరుచుకుపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మీరు మధ్యప్రదేశ్ నుండి మీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని స్టార్ క్యాంపెయినర్ గా తెచ్చుకోవచ్చు,పోయిన ఎన్నికలకు బెంగాల్ నుండి దీపాదాస్ మున్షీ ని తెచ్చుకోవచ్చు,వాళ్ళు చెప్పినట్లు మీ పార్టీ నాయకులు వినొచ్చు అని విమర్శించారు.కానీ జనసేన పార్టీ అభ్యర్థుల కోసం ఎన్ డిఏ పక్ష అభ్యర్థుల తరపున జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాత్రం రాకూడదా? అని మండిపడ్డారు.మీ నాయకులకు ప్రాంతంతో సంబంధం లేదు,మా పార్టీకి ప్రాంతీయ భేదాలు అంటగడతారా? మీరు విమర్శిస్తే మేము విమర్శిస్తాం...మాటలు అదుపులో పెట్టుకొని మాట్లాడండి అని తెలిపారు.కాంగ్రెస్ తెలంగాణ పార్టీ కాదు,బిఆర్ఎస్ తెలంగాణ పార్టీ కాదు,బీజేపీ తెలంగాణ పార్టీ కాదు,ఈ మూడు పార్టీలు ప్రస్తుతం జాతీయ పార్టీలు..అలాగే జనసేన కేవలం ఆంధ్రకోసం పెట్టిన పార్టీ కాదు,జాతీయ సమగ్రత కోసం తెలంగాణ గడ్డ మీద పెట్టిన పార్టీ...ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని చూస్తే జనసేన ఊరుకోదు అని జనసేన హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బత్తిని బాబు గౌడ్,చౌహన్ శ్రీనివాస్ మారంపల్లి రాజశేఖర్ తరుణ్ అరుణ్,శేఖర్,ఊరేడి రాజం మడుపు నాగరాజు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడవ వార్డులో స్వాతంత్ర అభ్యర్థి హవా

**ఇంటింటా కేసారం స్వామి ప్రచారానికి ప్రజల బ్రహ్మారథం!**



**రామాయంపేట,ఫిబ్రవరి04 (సూర్యరేఖ):** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో స్వాతంత్ర అభ్యర్థి ప్రచారం రోజురోజుకు ఊపందుకుంటోంది. ముఖ్యంగా 3వ వార్డులో స్వాతంత్ర అభ్యర్థి కేసారం స్వామి ఇంటింటా సాగిస్తున్న ప్రచారం రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తోంది.సాదాసీదా శైలిలో ప్రజల మధ్యకు వెళ్లి మాట్లాడుతున్న స్వామికి స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ప్రజల గడప దాటుతూ వారి సమస్యలను ప్రత్యక్షంగా వింటూ,విశ్వాసంతో ముందుకు సాగుతున్న కేసారం స్వామి ప్రచారం 3వ వార్డులో కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చింది.ఈ కార్యక్రమంలో ప్రజలు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నగరం రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..



**నిజాంపేట,ఫిబ్రవరి04 (సూర్యరేఖ)**మండల పరిధిలోని నగరం గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో చల్మెడ గ్రామానికి చెందిన ఆకుల అంజయ్య అక్కడికక్కడే మృతిచెందగా అతని బామ్మర్ది ఆకుల తిరుమలయ్య తీవ్ర గాయాలయ్యాయి.ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం. చల్మెడకు చెందిన ఆకుల అంజయ్య,తిరుమలయ్య,ఇద్దరు బావ బామ్మర్దులు టీవీఎస్ ఎక్సెల్ టీఎస్ 35 జు 7347 గల బండిపై నిజాంపేట నుండి చల్మెడ వెళ్తున్న క్రమంలో నగరం గ్రామ శివారులోని ముళ్ల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న అశోక్ లైలాండ్ ఆటో టీజీ 35 టీ2051, గుగులోత్ ప్రవీణ్,అను వ్యక్తి తండా వైపు నుండి ఎదురుగా తన వాహనమును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ తిరుమలయ్య నడుపుతున్న టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొనడంతో వెనుక ఉన్న అంజయ్య, కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.తిరుమలయ్య,కు స్వల్ప గాయాలయ్యాయి.మృతుడి అన్న కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ కు స్వాగతం పలికిన బీజేపీ నాయకులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ రాష్ట్ర పర్యటనకు రావడం సంతోషంగా ఉందని గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్చార్జ్ వై. శ్రీధర్ అన్నారు. మొట్టమొదటి సారిగా తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు రావడంతో ఆయనకు పార్టీ శ్రేణులతో కలిసి వారు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్,డివిజన్ మాజీ అధ్యక్షులు జి బాబురావు,జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు రవీందర్,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కిరణ్ డి.యాదగిరి,ఎం.స్వామి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్,బీఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధం..

**డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ అనుచిత వాఖ్యలు**
**కౌంటర్ ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు**
**రాజ బొల్లారంలో కొద్దిసేపు ఉద్రిక్తత..**





**మేడ్చల్,ఫిబ్రవరి04 (సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాజ బొల్లారంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం సాగింది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత అక్కడ వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు,స్థానిక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కురాకుల సుగుణ రమేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పార్టీ కార్యాలయంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భర్త రమేష్,మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ బయటకు వచ్చి డిసిసి అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్ పై మాటలతో విరుచుకుపడ్డారు.దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.చివరకు డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ తన ప్రసంగాన్ని ముగించుకొని ముందుకు వెళ్లిపోయారు.అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి భర్త రమేష్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ లో మీడియాతో మాట్లాడుతూ... డిసిసి అధ్యక్షుల వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ అభ్యర్థిని రాణి నారాయణగౌడ్ ఓడిపోతుందన్న భయంతో బిఆర్ఎస్ అభ్యర్థిని భర్తపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.అనంతరం డిసిసి అధ్యక్షుడు, కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నినాదాలు చేశారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి






**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ, ఎ.పి.ఓ.లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని,ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం,ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు మూత్రశాలలు లైటింగ్,ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని,గర్భిణీ స్త్రీలు బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని,మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు,ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్,మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి..




**ఎస్ఐ రాజేష్**

**నిజాంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** రోజురోజుకు పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నిజాంపేట ఎస్ఐ రాజేష్ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఆధార్ వివరాలు లేదా ఓటీపీ అడిగితే చెప్ప వద్దని హెచ్చరించారు.బహుమతులు వచ్చాయంటూ వచ్చే నకిలీ లింకుల ను క్లిక్ చేయవద్దని,సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోవద్దని కోరారు.ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు.ఈరోజుల్లో ఆన్లైన్ మోసాల ద్వారా యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని,వారి తల్లిదండ్రులకు కడుపుకోత విధిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఆన్లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## ఉప్పల్ ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఘన సన్మానం



**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**ఉప్పల్ ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఆమె ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ..."సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమన్నారు.ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి,ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉందని తెలిపారు.ఉప్పల్ ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరమని,ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నానని వెల్లడించారు.ఉప్పల్ ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## చిలుకానగర్ శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డేపల్లి కిషోర్ కు సన్మానం..





**ఉప్పల్,ఫిబ్రవరి04 (సూర్యరేఖ)** చిలుకానగర్ శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం ముఖ్యసహాదారులు, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు,ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వడ్డేపల్లి కిషోర్,ను ఘనంగా సన్మానించారు.మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిజం రంగంలో అపార అనుభవం కలిగి, ప్రజల సమస్యలను నిర్భయంగా వెలికి తీయడంలో మేటిగా నిలిచిన వ్యక్తి,రాజీలేని పోరాటానికి ప్రతీకగా, మచ్చలేని నికార్సయిన పాత్రికేయ జీవితానికి చిరునామాగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును వడ్డేపల్లి కిషోర్ సంపాదించుకున్నారని సంఘం నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడుతూ...పద్మశాలి సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో చిలుకానగర్‌లో పద్మశాలి సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.అలాగే తన సహచర పాత్రికేయ మిత్రుల సహకారంతో పాత్రికేయ వృత్తికి నూతన దిశ,నూతన వన్నె తీసుకువస్తామని ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయుల సామాజిక బాధ్యతను 100శాతం నిబద్ధతతో నిర్వర్తించేలా ఉప్పల్ ప్రెస్ క్లబ్‌ను ఒక ఆదర్శ వేదికగా నిలుపుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం చిలుకానగర్ అధ్యక్షులు సకినాల ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బెజగం శ్రీనివాస్,కోశాధికారి పెండెం నాగార్జున అసోసియేట్ అధ్యక్షులు అడ్డగట్ల భావానందం ముఖ్యసలహాదారులు బోడ విద్యాసాగర్,ఆలె నరెందర్,పాగాల వినయ్,సకినాల చందుతో పాటు సంఘ సభ్యులు,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డి-మున్నూరు కాపు స్మశాన వాటిక అభివృద్ధికి రూ.38లక్షల నిధులు మంజూరు

**ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,ఫిబ్రవరి 04(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నారని డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి స్మశాన వాటికలో కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఉప్పల్ లోని రెడ్డి-మున్నూరుకాపు స్మశాన వాటికలో ఇప్పటివరకు రూ.1కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి పూర్తి చేశామన్నారు.ఇపుడు ఆఫీస్ రూమ్,ఇతర అభివృద్ధి పనులకు రూ.38 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి రెడ్డి-మున్నూరుకాపు స్మశాన వాటిక కమిటీ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో అధ్యక్షులు మేకల హనుమంత్ రెడ్డి,గోనె ప్రభాకర్ రెడ్డి,గిరి రామ కృష్ణ, ఐనాలా వెంకటేష్ ,డిఆర్.రాజు,మేకల దయాసాగర్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మందు ముల అంజిరెడ్డి,గోనె ప్రేమ్ సాగర్ రెడ్డి సల ప్రభాకర్ రెడ్డి,మేకల శరత్ రెడ్డి,మేకల సామవేద్ రెడ్డి,గోనె కృష్ణరెడ్డి,ఐనాలా వెంకటేష్ సిద్ధు,రోకటి నర్సింగ్,రామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**కార్మిక సంఘాల నేతల పిలుపు**



**ఉప్పల్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ సిఐటియు కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఐఎన్టి యుసి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వి.ఎస్.ప్రకాష్ రెడ్డి,మౌలానా సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న,వెంకటేష్,పట్టాభి రామయ్య టియుసిఐ నాయకులు సదానందం, అఫ్జల్ బిఆర్టియు నాయకులు సయ్యద్ అలీ ఏఐటీయూ సీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడు తూ...కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్,లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 విబి జి-రామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు ఎల్ఐసిలో 100శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకో వాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉప్పల్లోని కార్మికులు కర్షకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని హక్కుల సాధన కోసం ఈ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గుర్తు తెలియని పురుష మృతదేహం లభ్యం..




**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** కుల్సుంపుర పోలీస్ స్టేషన్ పరిధి పురానాపూల్ లోని హనుమాన్ ఆలయం సమీపంలో రోడ్డులో గుర్తు తెలియని పురుషుడి మృతదేహం పడి ఉందని 100కు ఫిర్యాదు చేశారు.సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ భాస్కర్ సహచర కానిస్టేబుల్ పిసితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని 55-60 సంవత్సరాల వయస్సు గల పురుషుడి మృతదే హాన్ని కనుగొన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటె కుల్సుంపుర పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ఐ భాస్కర్ కోరారు.

## ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి..






**శివంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ఉపాధి హామీ పథకం నీధుల నుండి రూ.10లక్షలు మంజూరయ్యాయి. ప్రహరీ గోడను నర్సా పూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి,సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్ ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,లతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,తాజా మాజీ జడ్పీకో ఆప్షన్ మన్సూర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజారమణ గౌడ్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ముద్దగళ్ళలక్ష్మీనరసయ్య, స్కూలు ఉపాధ్యాయురాలు,సీనియర్ నాయకులు కొతపేట యాదగౌడ్,బాసంపల్లి రామగౌడ్,వార్డు సభ్యులు,ముయ్యడ్డి ముత్యాలు కమల్యగారి మల్లేశ్వరి-నర్సింహులు,నరేష్,పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ రెడ్డిపల్లి సరూపఅశోక్,కొవ్వురి యాదగిరి,మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచగౌడ్,కొవ్వురి వెంకటేష్,వంజరి కొండల్,ముయ్యడ్డి సింహం,కుంట రాజు,కమలయ్యగారి లక్ష్మీనారాయణ,పిఎంజి యువసేన సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్ సన్మానం





**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఓంకార్,ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఆయన కమిటీ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఉప్పల్ ఎక్సైజ్ సిఐ ఓంకార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. "సమాజంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేసే బాధ్యతాయుతమైన పాత్రను మీడియా నిర్వహిస్తోంది. ఉప్పల్ ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చేలా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. చట్టపరమైన అవగాహన సామాజిక బాధ్యత విషయంలో మీడియా కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఉప్పల్ ప్రాంతంలో శాంతిభద్రతలు, ప్రజా సంక్షేమానికి సంబంధించి మీడియా నుంచి ఎల్లప్పుడూ సహకారం అవసరమని తెలిపారు. ఈ క్లబ్‌కు,కమిటీకి ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తరఫున ఎప్పుడూ పూర్తి సహాయ సహకారం ఉంటుందని"హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యం.!

## ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

## న్యూభరత్ నగర్,సౌత్ స్వరూప్ నగర్ లలో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ లోని కాలనీలలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. జీహెచ్ఎంసీలోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టుగా చెప్పారు. న్యూ భారత్ నగర్ లో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,రూ.68 లక్షలతో బాక్స్ బ్రెయిన్ నిర్మాణం, సౌత్ స్వరూప్ నగర్‌లో రూ.43 లక్షలతో దెబ్బతిన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన మంజూరు పత్రాలను ఆయాకాలనీ వాసులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,తో రజితాపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యూభారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నగేష్,కప్పరి ఎల్లేశ్ కుమార్ సల్ల ప్రభాకర్ రెడ్డి,పూస మల్లేష్,అన్నపురెడ్డి వెంకట్ రెడ్డి,గంధం సంపత్ గౌడ్,పంగ నర్సింహారెడ్డి,ఉప్పల జగన్ చలపతిరావు మోహన్ నారి యల్లయ్య దోమ కొండ నర్సింహులు మిష్టిలాల్,గౌండ్ ప్రభాకర్ బాలచారి నర్సింహచారి,కైలాకృష్ణ రెడ్డి,శ్రావణ్ కుమార్,సౌత్ స్వరూప్ నగర్ కాలనీ గజ్జలవెంకటరెడ్డి నర్సిరెడ్డి ప్రతాపరెడ్డి బసిరెడ్డి భాష రామచందర్,బర్ల కృష్ణ జగన్నాథ్ పటేల్ సుబ్రహ్మణ్యం రాజేశ్వరి నారాయణరావు చాపల శీను,వినోద్,జాల వెంకటేష్ నరేష్ యాదగిరికాలనీ వాసులు పాల్గొన్నారు.





# చిల్కానగర్ డివిజన్ కళ్యాణపురిలో నూతన సివరేజ్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురి కాలనీలో నూతన సీవరేజ్ పైప్ లైన్ పనులకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...కాలనీ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు ఎన్నో రోజుల నుండి పాత సివరాజ్ పైప్ లైన్,తో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని,తెలిసిన వెంటనే నూతన సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణానికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శివరాజ్ పైప్లైన్ నిర్మాణం పూర్తయిన వెంటనే నూతన సిసి రోడ్డు కూడా వేయించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం,ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సివరేజ్ లైన్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఈ పనులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతతో పాటుగా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి కొకొండ జగన్,ముద్ధం శ్రీనివాస్ యాదవ్ బాలకృష్ణ శ్యామ్, బాలు,కాలనీ వాసులు రాములు నరేష్ గౌడ్,లక్ష్మీ రాజ్యంగౌడ్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# రజాక్ పల్లిలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు..



**నిజాంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** మండల పరిధిలో రజాక్ పల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలన, బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతినెలా మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,బడి బయట పిల్లలను బడిలో చేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్,విసిపిసి అధికారి అంజనేయులు అంగన్వాడి టీచర్ మంగమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్,ఆశ వర్కర్ మహేశ్వరి వార్డు సభ్యులు శ్రీకాంత్, నాగరాజు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఘనంగా సన్మానం...



**శివ్వంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** శివ్వంపేట గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మొదటి సారి గ్రామపంచాయతీకి వచ్చిన సందర్భంగా స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్,ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్,వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్,మాజీ జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మన్సూర్,గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగాల లక్ష్మీ నరసయ్య బాసంపల్లి రామాగౌడ్,వార్డు సభ్యులు కమలయ్యగారి మల్లేశ్వరి నర్సింలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్,శేరిపల్లి నరేష్,కొవ్వూరి యాదగిరి ముత్యాలు రెడ్డిపల్లి అశోక్,నాయకులు దొడ్ల అశోక్,పోచగౌడ్ వంజరి కొండల్ కమలయ్యగారి లక్ష్మీనారాయణకుంట రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం..



**ఖమ్మం,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఖమ్మం పాటి లక్ష్మి,డాక్టర్ మమత,లు ప్రారంభించారు. ఈ శిబిరంలోని 38 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స,26 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మమత మాట్లాడుతూ...పశువులు యుక్త వయసుకు వచ్చిన తర్వాత,ఈనిన మూడు నెలల తర్వాత విధిగా ప్రతి 21 రోజులులకు ఎదకు వస్తాయి.రైతులు ఎద లక్షణాలు గుర్తించి 12 గంటల తర్వాత ఎద సూది వేయించాలని సూచించారు. కట్టించిన మూడు నెలల తర్వాత చూడు పరీక్ష చేయించాలని,పశువులు సకాలంలో ఎదకు రాకపోయినా,చూడు నిలవక పోయిన పశువైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమములో విఎల్ ఓ.శ్రీనివాసరావు గోపాలమిత్రులు రమేష్ కృష్ణ ప్రసాద్,విజయ్ కుమార్ అప్పారావు శివ కృష్ణ, మరియు రైతులు పాల్గొన్నారు

## బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలి..

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన శారద ప్రింటింగ్ ప్రెస్ ను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని,నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60డివిజన్లలో 240మంది, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 173 మంది, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని18 వార్డులలో 107 మంది,క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో 113 మంది,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని15 వార్డులలో 60మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్,4 మున్సిపాలిటీలలో మొత్తం 693మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని,ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని,ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్,12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి జాతర

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు..

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి15 నుంచి17వరకు 3రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా,దైవికంగా నిబంధనలు పాటిస్తూ ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని,భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని,భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని,నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని,భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**-మత్స్యశాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు..**

2ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా అగ్నిమాపక వాహనాలు ఒక ద్విచక్ర వాహనం అందుబాటులో ఉంచుతున్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 5 ప్రదేశాలలో క్యాంప్,లు,నాలుగు108 అంబులెన్సులు,లక్ష వోఆర్ఎస్ ప్యాకెట్,లు అంత్యవసర మందులు,28మంది డాక్టర్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ 480 మంది ఆయుష్ డాక్టర్లు, ఏఎన్ఎంలు100,ఇతర వైద్య సిబ్బంది మొత్తం 300 మంది పనిచేస్తారని తెలిపారు.ఆర్టీసీ ద్వారా ప్రతి రోజు వివిధ రూట్లలో 140 బస్సులు మూడు రోజుల పాటు మొత్తం 420 బస్సులు నడుస్తాయని తెలిపారు.టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10ఉచిత మినీ బస్సులు తిరుగుతాయి తెలిపారు.

**-ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9సంచార బృందాలు,2 చెక్ పోస్టులు..**

మిషన్ భగీరథ,ఆర్డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో 144 నల్లాలు,45 మంది మానిటరింగ్ చేస్తారని,400 మంది కార్మికులు 498 మరుగు దొడ్లు,వాటర్ ట్యాంకర్లు 40 ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా పంచాయతీ శాఖ ద్వారా18 మంది సెక్టార్ అధికారులు,180 మంది పంచాయతీ కార్యదర్శులు 640మంది మల్టీ పర్పస్ కార్మికులు,రెండు షిఫ్టులో పని చేయనున్నారు.13 తేదీ నుంచి18వ తేదీ వరకు పనులుచేయనున్నారు. డస్ట్ బిన్స్,బ్లీచింగ్ పౌడర్,పాగింగ్ చేయనున్నారు.

**-పోలీసు బందోబస్తు..**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 04 డీఎస్పీలు,23 మంది సీఐలు,80మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు,96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 250మంది కానిస్టేబుళ్లు,84 మంది మహిళా కానిస్టేబుళ్లు,234మంది హోంగార్డులు,14మంది మహిళా హోంగార్డులు మొత్తం 829మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,ఆర్డీవోలు మెదక్ రమాదేవి,నర్సాపూర్ మహిపాల్ రెడ్డి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య,నాగ్సన్పల్లి సర్పంచ్ సుశీల,ఆలయ కార్య నిర్వహణ అధికారి, వీరేశం,తాహసిల్దార్ సతీష్ కుమార్,కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసచారి,వివిధ శాఖల జిల్లా అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మోస్ట్ ఎమర్జింగ్ ఆంకాలజిస్ట్ అవార్డు..డాక్టర్ గౌస్ మోహియోద్దీన్ కు ప్రధానం



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** క్యాన్సర్ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంపదించుకొని,దాని నివారణ కొరకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ కన్జ్యూమర్స్ డిస్ప్యూట్ రెడ్ సెల్ కమిషన్ అధ్యక్షురాలు,మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి అన్నారు.ఈ సందర్భంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ లోని స్టేట్ కన్జ్యూమర్ కార్యాలయంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్యాన్సర్ వ్యాధి అవగాహన శిబిరంలో ముఖ్య అతిథిగా డాక్టర్ జి.రాధారాణి విచ్చేసి ప్రసంగించారు.క్యాన్సర్ గురించి అవగాహన పెంపొదించి దాని నివారణకు గుర్తింపును చికిత్స ప్రోత్సహించి సమాజంలో ప్రతి సంవత్సరం లక్షలాది జనాభా ఈ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.దీనికి మనమందరం కలిసికట్టుగా పోరాడాలని సూచించారు.ఈ క్యాన్సర్ తన భర్త అయినా ఫార్మర్ అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సిఎన్ఎల్ గాంధీ కూడా బ్లడ్ క్యాన్సర్కు లోనై మంచి చికిత్స ద్వారా హైదరాబాదులోనే కోలుకొని ఈ సదస్సులో మీ ముందు నిలబడి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.వ్యాధి వచ్చిందని బాధపడకుండా ధైర్యంతో జయించారని,దీనికి తమ భర్తను స్ఫూర్తిగా తీసుకోవాలని అందరికీ తెలిపారు. ప్రభుత్వ ఎం.ఎన్.జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ. మనదేశంలో 40 శాతం క్యాన్సర్ వస్తుందని పొగాకు సేవించడం వల్ల 14రకాల క్యాన్సర్కు కారణం అవుతుంది అన్నారు. పొగాకులో 800రకాల క్యాన్సర్ కారకాలు ఉంటాయని, పొగాకు పీల్చినప్పుడు ఆ రసాయనాలు ఊపిరితిత్తుల్లోకి చేరి ఊపిరితిత్తుల క్యాన్సర్,నోటి క్యాన్సర్ వస్తాయని ఉదాహరణలతో వివరించారు. నతెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్రశాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధి నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీలు సదస్సులు,ల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు, యువకులకు,గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు ఎన్నో అవగాహన శిబిరాలు నిర్వహించారని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ జాయిన్ డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ అత్తరల్లి స్వాగతం స్వాగతం చేస్తూ 4ఏళ్ల తర్వాత హిమోగ్లోబిన్ తగ్గిన ఈఎస్.ఆర్ పెరిగిన అది క్యాన్సర్ కు దారితీస్తుందని, తగిన పరీక్షలు చేసుకోవాలని ఉదాహరణలతో వివరించారు. ప్రముఖ తెలంగాణ హైకోర్టు న్యాయవాది మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ... స్వచ్ఛంద సేవా సంస్థలు యువజన సంఘాలు క్యాన్సర్ పట్ల గ్రామీణ ప్రాంతాలలో శిబిరాలు నిర్వహించి వారికి తగిన సూచనలు జాగ్రత్తలు పాటించేటట్టు సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ సదస్సులో మాజీ అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సిఎన్ సిఎల్ఎన్ గాంధీ కోఆర్డినేటర్లు జి.వేణుగోపాల్ మరియు బిచ్చుకారి ఆరెకటిక సూర్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా క్యాన్సర్ పై ఎన్నో సేవా కార్యక్రమాలను శిబిరాలను ర్యాలీలను నిర్వహిస్తూ ప్రజలను చేతులవంతం చేస్తున్న ప్రభుత్వ ఎం.ఎన్.జే ఆసుపత్రి క్యాన్సర్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గౌస్ మోయద్దీన్,కు శాలువాతో సత్కరించి,పూలమాలలు వేసి,మోస్ట్ ఎమర్జింగ్ ఆంకాలజీ అవార్డు 2026ను ప్రధానం,ప్రశంసా పత్రంతో జస్టిస్ డాక్టర్ రాధారాణి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్,కు ఘన స్వాగతం పలికిన కార్పొరేటర్ బొహిని దర్శన్ బృందం.



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దృష్టి సారించిన జాతీయ భారతీయ జనతా పార్టీ తెలంగాణాలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్,ను తెలంగాణకు విచ్చేస్తున్న సందర్భంగా బీజేపీ జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ బృందం విమానాశ్రయంలో హృదయపూర్వకంగా ఘన సుస్వాగతం పలుకారు.ఈ సందర్భంగా బొహిని దర్శన్ మాట్లాడుతూ..బిజెపి జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతరం తొలిసారి తెలంగాణకు విచ్చేస్తున్న నితిన్ నబిన్,కి హృదయపూర్వక సుస్వాగతం మని,తెలంగాణాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాజపా విజయమే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు వచ్చిన కారణంగా మహబూబ్ నగర్ ఎంవీఎస్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్స్ జరుగు మహా సభకు నాయకులు,కార్యకర్తలతో భారీగా తరలి వెళ్లడం జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సరళ,సుచిత్, లచ్చి రెడ్డి,అన్నూ యాదవ్,మనీష్ జైన్,మురళీ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెదురు ఉత్పత్తులతో అభివృద్ధిని సాధించాలి..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**వెదురు ఉత్పత్తులతో అభివృద్ధిని సాధించాలని జన్నారం అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ సూచించారు.మంచిర్యాల జిల్లా,జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామంలో శిక్షణా పొందిన ఆదివాసులకు బుధవారం అటవీశాఖ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వెదురు ఉత్పత్తులు మరియు శిక్షణా కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మారుతున్న సమాజానికి అనుగుణంగా తక్కువ ముడి సరుకుతో ఎక్కువ ధర వచ్చే కళాకృతులు తయారు చేస్తే మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఆసక్తితో కేంద్రాన్ని నిర్వహించుకునే వారికి తమ శాఖ సహాయం ఎల్లవేళల ఉంటుందని చెప్పారు. ఇంధనపల్లి రేంజి అధికారి జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెదురు ఉత్పత్తుల కేంద్ర నిర్వాహకులకు తాము ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పరిమిషన్ ఇవ్వాలి..

**ఇంధన్ పల్లి గ్రామస్తులు**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి గ్రామంలో మంగళవారం అటవీశాఖ అధికారుల వాహనాలను కొంతమంది గ్రామస్తులు అడ్డుకున్నారు.“దేవుడు కరుణించిన పూజారి కరుణించలేదు అన్న చందంల“అటవిశాఖ అధికారుల ప్రవర్తన ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలని ఇల్లు మంజూరు చేస్తే ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటున్న అర్హులకు మాత్రం ఆ సంతోషం అందని ద్రాక్ష లాగానే మిగిలి పోతుందనివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులలో నుండి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఇసుకను తీసుకువస్తే అటవీశాఖ అధికారులు వాహనాలను పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించడం అది ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఓవైపు ప్రభుత్వం నిర్ణీత సమయంలో ఇంద్రమ్మ ఇల్లు పూర్తి చేయాలని చెబుతుంటే ఇసుక లేకుండా మేము ఇల్లు ఎలా నిర్మించుకోవాలని వారు అటవీశాఖ అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇంధన్ పల్లి సర్పంచ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ...అర్హులైన పేద ప్రజలు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి వాగులలో నుండి ఇసుక తెచ్చుకోవడానికి అనుమతి ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కూడా విన్నవించుకున్నట్లు ఆయన తెలిపారు.అయినా ఫారెస్ట్ అధికారులు మాత్రం వాగులలో నుండి ఇసుక తెచ్చుకోవడానికి అడ్డుపడుతున్నారని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనైనా ఇందిరమ్మ గృహ నిర్మాణదారులను దృష్టిలో ఉంచుకొని వాగులలో నుండి వారు ఇసుక తెచ్చుకోవడానికి ఇల్లు కట్టుకోవడానికి అటవీశాఖ అధికారులు సహకరించాలని వారు కోరుతున్నారు.

# మైసమ్మ దేవాలయంలో నిర్వహించే కల్యాణ మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆహ్వానం




**బీఆర్ఎస్ నాయకులు అన్న బాలకృష్ణ,కవిత దంపతుల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం..**

**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**ఉప్పల్ న్యూభరత్ నగర్ కాలనీలో ఈనెల12వ తేదీ గురువారం ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్న బాలకృష్ణ,కవిత దంపతుల ఆధ్వర్యంలో మైసమ్మ దేవాలయంలో నిర్వహించనున్న అశ్వస్త నింబవృక్ష కల్యాణ మహోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సత్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేసి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరారు. తప్పకుండా మైసమ్మ దేవాలయంలో నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి హాజరవుతానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి నవీన్ చారి రోశయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం

**రాంపూర్ గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ (నెల్లి రాజు)**




**కొల్చారం,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా,గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడపడమే నా లక్ష్యమని కొల్చారం మండలం,రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ (నెల్లిరాజు)అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు.బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో మాట్లాడుతూ.. ఆలయాల వద్దకు కరెంటు సరఫరాతో పాటు గ్రామంలో మురికి కాలువల మరమ్మత్తులు,సిసి రోడ్డు ఇరువైపులా మట్టి వేషయమని తెలిపారు.ప్రజల దాహార తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు తన సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తానని వివరించారు.గ్రామంలో విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బల్బులు బిగించామన్నారు. ప్రభుత్వం నుంచి విడుదలైన అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రూ.10లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజలు నమ్మకాన్ని మమ్ము చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్యన్నారు.ఏది ఏమైనా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు నా సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.నల్ల పోచమ్మ గుడి వద్దకు కరెంట్ సరఫరా లేకపోవడంతో గత పది సంవత్సరాల నుంచి గ్రామస్తులు గతంలో పాలించిన సర్పంచులను అడిగిన పట్టించుకోలేదని తెలిపారు విద్యుత్ అధికారులతో మాట్లాడి ఐదు స్తంభాలు వేసమన్నానారు.విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం వేరే చోటికి మార్చి గుడికి కరెంటు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు బాలమణి మధు రాందాస్ గోవర్ధన్ రెడ్డి,విట్టల్ రెడ్డి సాయిరాం రవిముదిరాజ్ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ సంగమేశ్వర్ రెడ్డితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 10 సంవత్సరాలుగా డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన నాచారం కార్పోరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్,కు అభినందనలు

**బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్,కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,నేతలు**




**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**నాచారం డివిజన్ కార్పొరేటర్ గా 10సంవత్సరాలు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్,కు అభినందనలు వెలివెత్తాయి. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ పుట్టినరోజు వేడుకలను ఒకే వేదికపై బుధవారం ఏఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కార్పొరేటర్ కు సాయిజన్ శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ 10 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధికి కృషి,ప్రజల మన్ననలు పొందడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు.మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్,చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్ గంధం జోష్నా నాగేశ్వరరావు,కొత్త రామారావు నియోజకవర్గంలోని పది డివిజన్లో బారాస పార్టీముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 3000మంది నాచారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కాలనీసంఘాలు మరియు పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ రూ.2.5 లక్షల ఎల్ఓసి చెక్కును పంపిణీ చేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి




**మల్లాపూర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.2.5 లక్షల ఎల్ఓసీ చెక్కును ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి బాధితుడికి అందజేయడం జరిగింది. పరమేశ్వర్ రెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జి.రాముకి(మల్లాపూర్ శ్రీనికేతన్ స్కూల్ కారస్పాండెంట్ నరసింహ బావ) సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజల కష్ట సమయంలో అండగా నిలవడం మాబాధ్యత, ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని సకాలంలో అందేలా చేయడమే మా లక్ష్యం"అని తెలిపారు.ఈ ఆర్థిక సహాయం రాము చికిత్సకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆశిస్తూ ఆయన త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సద్గుణ,మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి నర్సింహా రాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి..అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా..!

**30వ డివిజన్ భారాస అభ్యర్థి వేల్పుల రాజేష్**



**నస్పూర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**భారతీయ రాష్ట్ర సమితి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,గెలిచాక అభివృద్ధి చేసి చూపిస్తానని 30వ డివిజన్ భారాస అభ్యర్థి వేల్పుల రాజేష్ అన్నారు.బుధవారం హనుమాన్ నగర్, సోనియానగర్,మల్లికార్జుననగర్,ఏఎస్ఆర్ఆర్ నగర్,లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చెయ్యటమే లక్ష్యమని,డివిజన్ ను అభివృద్ధి పథంలో నడపడమే నాధ్యేయమని అన్నారు.అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,భారాస పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## విద్యుత్ షాక్‌కు గురై లైన్‌మన్ మృతి..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04 (సూర్యరేఖ)**విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సెక్షన్లో ఏ.సతీష్ కుమార్ (42) లైన్మెన్ గా పనిచేస్తున్నాడు. బుధవారం విధి నిర్వహణలో భాగంగా సెక్షన్ పరిధిలోని పల్లె చెరువు సమీపంలో ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సరఫరాలో పనులు చేపడుతుండగా అకస్మాత్తుగా సరఫరా రావటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.సతీష్ కు భార్య అరుణ,కుమారుడు నీరజ్,కూతురు శ్రీనిత్య ఉన్నారు.సతీష్ ఈసీఐఎల్ లోని భవానీకాలనీలో నివాసం ఉంటున్నాడు.2015 లో విద్యుత్ శాఖలో ఉద్యోగం జాయిన్ అయ్యాడు.

## ధన్వాడలో రెజ్లింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు



**ధన్వాడ,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**మండల కేంద్రమైన ధన్వాడ కస్తూర్బా గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న రెజ్లింగ్ హాల్ నిర్మాణ పనులను జిల్లా అధికారులు పరిశీలించారు.నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశానికి బుధవారం నారాయణపేట జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, డిఈ విశ్వనాథ్ పనులను పరిశీలించారు.నిర్మాణ పనులను పూర్తి చేసి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా చూడాలని అధికారులు సూచించారు.కుస్తీ పోటీ క్రీడాకారుల కోసం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.ఈ భవన నిర్మాణ పనులు పూర్తి అయితే క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు ప్రారంభించిన పిల్లుట్ల సర్పంచ్



**శివంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం చేయడం జరిగింది.గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఇట్టి పనులను సద్వినియోగం చేసుకోవాలని,ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిడాల శంకర్, పెద్దపులి సతీష్,దినేష్ రెడ్డి,తలారి హనుమంతు రవీందర్,ప్రవీణ్,తదితరులు ఉన్నారు..

# జిల్లా ప్రొఫెషనల్ ఫోటో &వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా కనుకయ్య గౌడ్





**మందమర్రి,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో&వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా మందమర్రి పట్టణానికి చెందిన వడ్లకొండ కనుకయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని తోల్లవాగు సమీపంలోని ఎస్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా ప్రొఫెషనల్ ఫోటో & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా వడ్లకొంద కనుకయ్యగౌడ్,ను ఏకగ్రీవంగా ఎన్నుకొని జిల్లా అధ్యక్షులు అప్పాసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్,లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కనుకయ్యగౌడ్ మాట్లాడుతూ ...తనను ఎన్నుకున్న సభ్యులకు పేరుపేరున కృత్తతలు చెప్పారు.తనపై నమ్మకంతో అసోసియేషన్ జిల్లా కార్యవర్గం జిల్లా వ్యవస్థాపక అధ్యక్ష పదవికి ఎంపిక చేశారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలో అసోసియేషన్ బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వం నుండి ఫోటో వీడియో గ్రాఫర్లకు సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు.అందరం ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించుకోగలమని,వేగంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫొటోగ్రాఫర్లు క్రియేటివిటీ స్కిల్స్‌ను పెంచుకొని వృత్తిలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కనకయ్యగౌడ్ ను జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఎంపిక చేయడం పట్ల మందమర్రి పట్టణ ఫోటో&వీడియో గ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకట స్వామి,ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్,కోశాధికారి బద్రి సతీష్,వలస మణిరాజ్, కామెర గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

## ఇకపై రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి..

ఎ






**మందమర్రి,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని,ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్,ఎండీ డి. కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను సూచించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి,ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా,15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేష న్స్)ఎల్‌వి. సూర్య నారాయణ,డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు,డైరెక్టర్ (పర్సనల్ ఫైనాన్స్)గౌతమ్ పొట్రు,డైరెక్టర్ (ఈ అండ్ ఎం)ఎం.తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)బి. వెంకన్న, జీఎం(కో ఆర్డినే షన్ &మార్కెటింగ్) టి.శ్రీనివాస్, కార్పోరేట్ జీఎంలు అన్ని ఏరియాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# షబ్-ఎ-బరాత్ సందర్భంగా ఉప్పల్ ముస్లిం ఖబ్రస్తాన్‌లో అభివృద్ధి పనులు

**పరమేశ్వర్ రెడ్డి సేవలపై ముస్లిం సమాజం హర్షం**






**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**షబ్-ఎ-బరాత్ పవిత్ర సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్,బీరప్పగడ్డ ప్రాంతాలకు చెందిన ముస్లిం మైనారిటీ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సేవలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ ముస్లిం ఖబ్రస్తాన్‌లో అడవిలా పెరిగిన చెట్ల తొలగింపు,పరిసరాల శుభ్రత,గోడలు,సమాధులకు రంగుల వేయింపు,భక్తుల సౌకర్యార్థం లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు ఆయన నేతృత్వంలో చేపట్టారు.ప్రజా ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఖబ్రస్తాన్లు, మసీదులు మరియు మైనారిటీ సంక్షేమ పథకాల ద్వారా విస్తృతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా పండుగల సందర్భంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వారు అన్నారు. ఇటీవల కొందరు నాయకులు ఖబ్రస్తాన్‌కు వచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పి,కేవలం ఫోటోలు దిగడం మరియు ప్రచారం చేసుకోవడానికే పరిమితమయ్యారని,ముస్లిం సమాజం ప్రజలు విమర్శించారు.అలాంటి చూపుడు మాటలకు భిన్నంగా,ఎలాంటి ప్రచారం చేయకుండా నిశ్శబ్దంగా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేసిన నాయకుడు మందముల పరమేశ్వర్ రెడ్డిని వారు కొనియాడారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. ఉప్పల్ ముస్లిం ఖబ్రస్తాన్‌లో మిగిలిన అభివృద్ధి పనులు కూడా అత్యంత త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఖబ్రస్తాన్ అభివృద్ధి విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని అవసరమైన పనులను పూర్తి చేయడం తమ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల పట్ల ఉప్పల్,బీరప్పగడ్డ ప్రాంతాల ముస్లిం మైనారిటీ ప్రజలు సంపూర్ణ సంతృప్తి వ్యక్తం చేస్తూ, మందముల పరమేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారని మైనార్టీ నాయకులు ఇర్షా ఖాన్ తెలిపారు.

## క్రీడల్లో రాణించాలి..

**డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి**



**ధన్వాడ,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**విద్యార్థులు క్రీడల్లో రాణించి ముందుకు పోవాలని నారాయణపేట జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి అన్నారు.ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్పు పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులు ఎంపికలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డివైఎస్ఓ మాట్లాడుతూ...క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రభుత్వాలు ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు.ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొని రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయిలో...జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందన్నారు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను డివైస్ ఓ వెంకటేష్ శెట్టితో పాటు మండల విద్యాధికారి గాయత్రిలు పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల పిఈటిలు అనంతసేన రవికుమార్,ఆంజనేయులు సౌమ్య నరేష్,బాలరాజులు పాల్గొన్నారు

## అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలి..

**జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేశ్వర్**



**మంచిర్యాల,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు ఈ.రాజేశ్వర్ అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి పురపాలక సంఘ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి,ఖర్చుల నిర్వహణపై ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులకు మందమర్రి సిఐ పర్స రమేష్,క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్,లతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని,నిర్దేశించిన పరిమితిలోపు ఖర్చులు చేయాలని తెలిపారు. అభ్యర్థులకు సంబంధించి ఎన్నికల నిర్వహణ కొరకు బ్యాంకు ఖాతా,లావాదేవీలు,ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. అభ్యర్థులు తమ మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 6,9 తేదీలలో తమ బ్యాంకు ఖాతా పరిశీలన చేసుకోవాలని, నిర్దేశిత పరిమితిని మించి ఖర్చులు చేయకూడదని తెలిపారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ.రమేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో బీజేపీ అభ్యర్థి కోడి రమేష్ విస్తృత ప్రచారం..





**బెల్లంపల్లి,ఫిబ్రవరి04 (సూర్యరేఖ)**29వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోడి రమేష్ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రచార సమయంలో అక్కడి ప్రజలు మాట్లాడుతూ...ఇప్పటివరకు ఉన్న కౌన్సిలర్ తమ వార్డు అభివృద్ధికి సరైన ప్రాధాన్యం ఇవ్వలేదని,ప్రజా సమస్యలపై స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల వెంట నిలబడి,వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే నాయకుడు తమకు కావాలని పేర్కొన్నారు.అలాంటి నాయకుడిగా కోడి రమేష్‌ను కౌన్సిలర్‌గా చూడాలనే ఆకాంక్షను ప్రజలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోడి రమేష్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. స్వార్థం లేకుండా,ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని,పార్టీ బాధ్యతలను కూడా ప్రజా సేవతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు.ప్రతి క్షణం ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కోడి రమేష్ ప్రచారానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## పిల్లుట్ల గ్రామంలో ఏఐజి హాస్పిటల్ హెల్త్ క్యాంప్



**శివంపేట,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఏఐజి హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రణీత్ వారి బృందం పిల్లుట్ల గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ హెల్త్ క్యాంప్ నిర్వహించి గ్రామంలో ఉన్నటువంటి వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే హాస్పిటల్ వారి బృందాన్ని సంప్రదించాలని హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిల్లుట్ల గ్రామ సర్పంచ్ బుర్ర మురళిగౌడ్, గ్రామ ఉపసర్పంచ్ గొల్ల స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వెంకటయ్య,పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి రవీందర్ విష్ణువర్ధన్ రెడ్డి,భూపాల్, తదితరులు ఉన్నారు..

## వడ్డెరకాలనీ అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను పంపండి..

**సర్పంచ్ బోదాస్ చంద్రశేఖర్**



**రాయికల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెరకాలనీ గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఏడు నెలల నుండి మూడు సంవత్సరంలోపు పిల్లలకు పౌష్టికాహారం మరియు బాలామృతము కోడిగుడ్లు గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని,పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోదాసు రాజేష్,వార్డు సభ్యులు సూర మాధురి,కార్యదర్శి దివ్యజ్యోతి,ఆశ వర్కర్ సుమలత,అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, ఆయమ్మ లక్ష్మి,కారోబార్ జలంధర్ పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి లక్ష్మీనర్సాగౌడ్.




**కామారెడ్డి,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**
జనసేన పార్టీ అభ్యర్థి లక్ష్మీనర్సాగౌడ్ 8వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.తాను గెలిస్తే తన వార్డులో ప్రతి ఇంటికి సంవత్సరం ఒక్కసారి తిరుమలతిరుపతి దేవుని దర్శనం నా సొంత డబ్బులతో తిరుపతి వెంకన్నస్వామి దర్శనం చేయిస్తానని హామీ ఇస్తున్నారు.తాను గెలిచిన మూడు నెలలలో జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన సంకష్టహర గణపతి దేవాలయం అభివృద్ధికి హామీ ఇచ్చారు.సొంత నిధులతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీలు కురిపిస్తున్నారు. గత బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు ఒకే పార్టీ ఉన్న సమయంలో కూడా 8వ వార్డు అభివృద్ధి కాలేదు.కాబట్టి 8వ వార్డు ప్రజలు ఆలోచన చేసి తనకు ఓటు వేసి గెలిపిస్తే నిరంతరం మీ కాలనీ బిడ్డగాసేవ చేస్తానని హామీ ఇస్తున్నారు.కాలనీలో ప్రత్యేక ఆఫీస్ పెట్టి నిరంతరం ప్రజల సమస్యలు తీర్చిదిద్దుతానని ఆయన 8వ వార్డు ప్రజలకు హామీలు ఇస్తున్నారు.8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీనర్సాగౌడ్,కు జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేష్,పి.శ్రీకాంత్ యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్,జీవన్,దినేష్ తోడుగా ఉంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

## పవన్ కళ్యాణ్ పర్యటనలతో.కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి..

**ఎన్.మల్లేష్**



**కామారెడ్డి,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జనసేన అధినేత భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేయడానికి వస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిద్ర పట్టడం లేదు.అందుకే పవన్ కళ్యాణ్ పై టీపీసీసీ అధ్యక్షులు అనుచిత వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన,భారతీయ జనతా పార్టీ గెలవబోతోంది అనే సమాచారంతో ఈ వాక్యాలు చేశారు.వెంటనే పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు విరమించుకోవాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బేషరతుగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి క్షమాపణ చెప్పాలి



**కామారెడ్డి ఫిబ్రవరి04(సూర్యరేఖ)** జనసేన పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అని కామారెడ్డి జిల్లా జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.జనసేన పార్టీ ఆంధ్ర కోసం పెట్టిన పార్టీ కాదు,జాతీయ సమగ్రత కోసం పెట్టిన పార్టీ జనసేన..పార్టీపై ప్రాంతీయ విబేధాలు సృష్టించాలని చూస్తే జనసేన పార్టీ ఊరుకోమని పార్టీ నాయకులు లక్ష్మీనర్సగౌడ్ కోలా శరత్ మానేకర్ సరిత,లు హెచ్చరించారు. జనసేన పార్టీ అభిర్భవించిన రోజు 14 మార్చి 2014న కాంగ్రెస్ హటావో దేశకి బచావో అని పవన్ కళ్యాణ్ నినాదంతో కేంద్రంలో నామరూపం లేకుండా పోయిన పార్టీ,మీది అలాగే ఎన్నికల పర్యటనలో భాగంగా కామారెడ్డికి వచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ షబ్బీర్ అలీకి హటావో కామారెడ్డికి బచావో అనే నినాదంతో షబ్బీర్ అలీ పరిస్థితి మరిచిపోయారా అని మండిపడ్డారు. మహేష్ కుమార్ గౌడ్ ఒక సారి గుర్తు తెచ్చుకోండి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ కళ్యాణ్ పర్యటనతో మీకు మీ పార్టీకి డిపాజిట్ రావు అని భయంతో పవన్ కళ్యాణ్ పైన అనుచిత వాఖ్యలు చేస్తే తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మీ పార్టీకి కర్రు కాల్చి వాత పెడతారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలి అని కామారెడ్డి జనసేన పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు.ఈ మీడియా సమావేశంలో కామారెడ్డి జనసేన పార్టీ నాయకులు నక్క మల్లేష్,పి. శ్రీకాంత్ యాదవ్ నవీన్,జీవన్ నాయక్,దినేష్, ప్రసాద్,కామిశెట్టి ప్రమోద్ గాలి పవన్ కుమార్ యాదవ్,లు పాల్గొన్నారు

# మల్లాపూర్ డివిజన్లో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్తీబాట





**ఉప్పల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మి నగర్ కాలనీ,ఎస్ వి. నగర్ కాలనీలో బుధవారం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో "బస్తీబాట" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య,త్రాగునీటి సరఫరా లోపాలు,వీధి దీపాల మరమ్మత్తుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి,స్థానిక ప్రజలతో మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వ పతకాల గురించి ఇంటింటికి తిరిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ. "ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వీలైనంత త్వరగా పరిష్కరించే బాధ్యత నాది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి నాగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అడ్వైసర్ చిగుళ్ల మల్లేష్,ప్రెసిడెంట్ తోట నవీన్ గౌడ్ జనరల్ సెక్రటరీ సింగారి కిశోర్ కుమార్ ఎస్వీనగర్ కాలనీ మెంబెర్స్ శంకర యాదగిరి అనిల్,నర్సింహ మహేష్ సాయి కాంగ్రెస్ నాయకులు వి.శ్రీనివాస్ కోయలకొండ రాజేష్ దాసరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వివాహం జరగలేదనే బాధతో ఆత్మహత్య

**ఘటన స్థలాన్ని పరిశీలించిన కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్**



**కొల్చారం,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**వివాహము జరగలేదనే బాధతో మనస్తాపం చెంది తనకు తానే ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్చారం మండలంలోని హనుమాన్ బండల్ ప్రాంతంలో జరిగింది.మృతుడు కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన చాకలి అవుకాష్(27) హైదరాబాదులోని కుతుబుల్లాపూర్ ఏరియాలో జీవిస్తున్నారు.తల్లి సావిత్రి రెండు సంవత్సరాల నుండి పెళ్లిసంబంధాలు చూస్తున్నారు.కానీ పెళ్లి సంబంధాలు కుదరకపోవడం వలన గత కొన్ని రోజుల నుండి తనలో తాను బాధపడుతున్నారని మంగళవారం పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయి.తిరిగి రాత్రి ఇంటికి రాలేదని తల్లి సావిత్రి తెలిపారు.కొల్చారం మండలంలోని హనుమాన్ బండల్ ప్రాంతంలో బ్రిడ్జి దగ్గర 100 మీటర్ల దూరంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లి హుటా హుటిన చేరుకొని మృతునిపై పడి బోరున విలపించారు. మృతుని తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్ తెలిపారు.

## చింతలూరులో శివ మాలధారణ



**రాయికల్,ఫిబ్రవరి04(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చింతలూరు గ్రామ వేణుగోపాల స్వామి ఆలయంలో శివ మాలధారణ పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ చైర్మన్ మక్కల సాయికుమార్ ను సన్మానించారు.మార్చి 2 వ తేదీన జరిగే ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు జాతర కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో గురుస్వామి ఆలయ చైర్మన్ మక్కల సాయికుమార్,పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ,అనుపురం గంగాధర్ గౌడ్, కదుర్ల రవి పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**బెల్లంపల్లి,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ పరిధిలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.పాఠశాల నిర్మాణ పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఇరవై ఐదు ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక వసతులతో ఈ పాఠశాలను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవనాల నిర్మాణం, వసతుల కల్పనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పాఠశాల నిర్మాణాన్ని చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ సంస్థ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి



అధికారులతో కలిసి పర్యటించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ) :** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.వాటి పరిష్కారం పై దృష్టి పెడతామని వివరించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ డివిజన్లో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ బుధవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ వెంకటేశ్వరనగర్,నేతాజీనగర్ బస్తీల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో మున్సిపల్,వాటర్ వర్క్స్ అధికారులను వెంటపెట్టుకుని వెళ్లిన ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారులకు ప్రత్యక్షంగా చూపించారు.బస్తీలలో మురుగునీరు నిలిచిపోకుండా డ్రైనేజీ పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా వెంకటేశ్వర్లనగర్,నేతాజీనగర్ వాసులకు క్రమబద్ధంగా మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు.పాడైపోయిన అంతర్గత రోడ్లకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి,నిధులు మంజూరు చేయిస్తామని బస్తీవాసులకు హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజల ముంగిటకే పాలన అందించడమే తమ లక్ష్యమన్నారు.బస్తీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఏ సమస్య వచ్చి నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.శ్రీరామ్ నగర్ వెంకటేశ్వర్లనగర్,నేతాజీ నగర్ ప్రాంతాలను ఆదర్శ బస్తీలుగా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,వాటర్ వర్క్స్ ఏఈలు,పార్టీ ముఖనాయకులు,బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

మండిపడ్డ తెలంగాణ మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే ఏసురత్నం..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** భారతదేశంలో కార్మికుల శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పించేందుకే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసురత్నం అన్నారు.కార్మికుల ఉద్యోగ భద్రతను హరించి యజమానులకు పెట్టుబడిదారులకు ఇష్టారాజ్యానికి తలుపులు తెరవడమే 4 లేబర్ కోడ్ల అసలు ఉద్దేశమని ఆయన అన్నారు.రాజేంద్రనగర్ మండలం శాస్త్రీపురం పరిధిలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల రద్దు కోసం కార్మికులకు అవగాహన సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి కే.ఏసురత్నం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలోని కార్మికులు ప్రాణాలు అర్పించి రక్తం దారపోసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో4 లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు.లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే ఉద్యోగ భద్రత జీతాల పెంపు,8 గంటల పని విధానం,హక్కుల రక్షణ అన్నీ గాలికొదిలేసినట్లేనని అన్నారు. దేశంలోనే ఆదాని అంబానీ లాంటి బడా ఆర్థిక నేరగాళ్లకు,పెద్ద కార్పొరేట్ సంస్థలకు లాభపడేలా రూపొందించారు,కార్మికులు మధ్యతరగతి ప్రజలు దీని వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందని హెచ్చరించారు. దేశంలోని రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు వ్యాపారాల్లోకి దిగిన తర్వాతే కార్మిక వ్యతిరేక చట్టాలు పుట్టుకొస్తున్నాయని ఆవేదన వెల్లుబుచ్చారు.లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు ఉద్యమాలు ఆగవన్నారు.అవసరమైతే మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులంతా ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒకే పని చేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలనీ తీర్పులు ఇచ్చినా కూడా దేశంలో అమలు చేయకపోవడం మరి దారుణం అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలీ. పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ.కోటి రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీ అమలు చేయాలన్నారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాది కార్మికులకు లేబర్ కోడ్లు శాపంగా మారుతున్నాయని అన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి ముందు,తర్వాత సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అంటే స్వాతంత్ర్య సమరయోధులను అవమానపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగటిత,అసంఘటిత రంగాల కార్మికులంతా పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి టి ఆనంద్ శ్రీకాంత్ విక్రం,అరుణ్ కుమార్,నర్సింగ్ రావు జంగయ్య లక్ష్మమ్మ సునీత తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ కు ఘన పలికేందుకు తరలిన రాజేంద్రనగర్ శ్రేణులు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ రాష్ట్రానికి రావడం సంతోషంగా ఉందని గోల్కొండ గోషామహల్ జిల్లా బిజెపి ఇన్చార్జ్ వై.శ్రీధర్ బీజేపీ అన్నారు.రాష్ట్రంలో ప్రజలు భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.పిల్లర్ నంబర్ 294 శివరాంపల్లి నుంచి సుమారు 50 బైక్‌లతో ప్రారంభమైన స్వాగత ర్యాలీ క్రమశిక్షణతో సాగి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ బుధవారం ఉదయం 11 గంటలకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంకు విచ్చేయగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు ఐక్యతను,పార్టీ బలాన్ని స్పష్టంగా చాటారు.అనంతరం వారు మాట్లాడుతూ నితిన్ నబీన్ సారథ్యంలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వై.శ్రీధర్ సత్యనారాయణ ముదిరాజ్,కోరని సదానంద్,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,వనిత రెడ్డి ఎస్.విఠల్ రాహుల్ రెడ్డి,నాగమణి,అశోక్ రెడ్డి బాలకృష్ణ రాజశేఖర్ రెడ్డి,రవీంద్ర,శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ సందీప్ రెడ్డి,సురేందర్ తిరుమలేష్ శత్రజ్ఞ రజినీకాంత్,సరిత రెడ్డి రవి స్వప్న రెడ్డి యాదయ్య ప్రకాష్ రెడ్డి జంగయ్య,గోపాల్ ముదిరాజ్,సుధాకర్ రెడ్డి పరశురాం గణేష్ అభిలాష్ అంజి యాదవ్ లడ్డూ భాషా అజయ్ నాయకులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ కన్వెన్షన్ హాల్లో ఏఐటియుసి డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి




**నారాయణఖేడ్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఏఐటియుసి డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంగన్వాడి సమస్యలపైన ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు.త్వరలో మీ సమస్య కూడా పరిష్కారమే విధంగా సీఎం మంత్రి సీతక్క దృష్టిలో కూడా ఉందని అన్నారు.మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సొంతభవనాలు లేని గ్రామాలలో కూడా నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాలలో పోషక ఆహార లోపాలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి చిరంజీవి,ఏఐటీసీ జిల్లా నాయకులు ఆనంద్ అశోక్,అంగన్వాడి యూనియన్ నాయకురాలు వినకుమారి,భాగ్య,మంజుల,సుశీల, ప్రమీల సత్యలక్ష్మి శశికళ,జగదేవి,సునీత,తదితరులు పాల్గొన్నారు.

## నితిన్ నబీన్ కు ఘనస్వాగతం పలికిన బీజేపీ నాయకులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**ప్రజలు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ శక్తివంఛన లేకుండా కృషి చేయాలని జిల్లా కార్యదర్శి కొమురయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్,లు అన్నారు.రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కు ఘన స్వాగతం పలికారు.అత్తాపూర్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన బీజేపీ నాయకులు తరలివెళ్లారు.అనంతరం వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేశాయని అన్నారు.ప్రజలు బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలతో ప్రజలు విసిగిపోయారన్నారు.రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.అందుకు పార్టీ శ్రేణులు శ్రమించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ విజయ్ జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్,జయానంద రెడ్డి రమేష్ సిద్దేశ్వర్ కిట్టు,జి రాజు,వెంకట్ రెడ్డి జగన్ మణికంఠ,శశికాంత్ శర్మ విమల్ శర్మ విజయ,స్వామి,భరత్,ఉమా అనురాధ సరితరెడ్డి గాయత్రి శివ కృష్ణవేణి కమలేకర్,రాజు,అమర్ రెడ్డి,సందీప్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన రంగారెడ్డి జిల్లా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బండి నరసింహ..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి04(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ మాణిక్యమ్మకాలనీ లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ముందు సీసీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు రంగారెడ్డి జిల్లా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బండి నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు బండి నరసింహ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బండి నర్సింహ్మా మాట్లాడుతూ...సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి ఎమ్మెల్యే చూపిన చొరవ మరువలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ ఆనంద్,కన్నయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.సీసీ రోడ్డు పనుల వల్ల కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని,ప్రజా సంక్షేమా నికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే సేవలను నాయకులు ప్రశంసించారు.




# 'బుల్లెట్ సునీల్'గా రాజశేఖర్ రీ ఎంట్రీ 'బైకర్' గ్లింప్స్‌తో ఫ్యాన్స్‌లో జోష్

ఒకప్పుడు టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా, యాంగ్రీ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్ కొంతకాలం విరామం తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి హీరోగా కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడంతో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శర్వానంద్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బైకర్' సినిమాలో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలు తీసుకురాగా, తాజాగా మేకర్స్ రాజశేఖర్ పాత్రకు సంబంధించిన 'బుల్లెట్ సునీల్' గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో రాజశేఖర్‌ను ఓ మాజీ పవర్‌ఫుల్ బైక్ రేసర్‌గా చూపిస్తూ స్టైలిష్ లుక్, గంభీరమైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. కొన్నేళ్ల తర్వాత ఆయనను ఇంత ఎనర్జిటిక్‌గా, మాస్ షేడ్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే సంకేతాలు ఈ వీడియో ఇచ్చింది. గ్లింప్స్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. రాజశేఖర్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. "ఇది రాజశేఖర్‌కు గ్యారెంటీ కంబ్యాక్ మూవీ అవుతుంది" అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన కనిపించడమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. శర్వానంద్‌తో పాటు రాజశేఖర్ లాంటి సీనియర్ నటుడు కీలక పాత్రలో కనిపించడం సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యూత్‌కు దగ్గరైన బైక్ రేసింగ్ కథతో పాటు అనుభవజ్ఞులైన నటుల ప్రెజెన్స్ ఉండటంతో 'బైకర్' మూవీపై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి. సెకండ్ ఇన్నింగ్స్‌లో రాజశేఖర్ ఎలాంటి పాత్రలు ఎంచుకుంటారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో ఎప్పటినుంచో ఉంది. 'బుల్లెట్ సునీల్' గ్లింప్స్‌తో ఆయన మళ్లీ పవర్‌ఫుల్ పాత్రలతో అలరించబోతున్నారని సంకేతాలు రావడంతో, ఈ సినిమా ఆయన కెరీర్‌లో మరో మలుపు తిప్పే అవకాశం ఉందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రియల్ స్టోరీ మారెమ్మ.. టీజర్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు హీరోగా వస్తోన్న తాజా చిత్రం మారెమ్మ. ఈ సినిమాకు మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ యధార్థ సంఘటనల ఆధారంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో దీపా బాలు హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా విడుదలైన టీజర్ చూస్తుంటే గ్రామీణ నేపథ్యంలో సాగే రియల్ స్టోరీగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఊరికి శాపం చుట్టుకోవడంతో గ్రామ దేవత మారెమ్మకు పూజలు చేయడం టీజర్‌లో చూపించారు. ఈ చిత్రాన్ని మోక్ష ఆర్ట్స్ పతాకంపై మయూర్ రెడ్డి బండారు నిర్మించారు. ఈ సినిమాలో వినోద్ కుమార్, వీఎస్ రూపా లక్ష్మి, దయానంద్ రెడ్డి కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి ప్రశాంత్ ఆర్.విహారి సంగీతమందిస్తున్నారు.

## మెగా 158 అప్‌డేట్: చిరంజీవి సినిమాలో 'ధురంధర్' హీరోయిన్


మన శంకర వర ప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.



## 'అమరన్' దర్శకుడితో ధనుష్.. కీలక పాత్రలో మమ్ముట్టి

తమిళ స్టార్ హీరో ధనుష్ తన 55వ సినిమాను (ఐ55) 'అమరన్' దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వెలుబడింది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ధనుష్ మరియు మమ్ముట్టి పూర్తిస్థాయిలో కలిసి నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. మరోవైపు దాదాపు ఏడేళ్ల (2019లో వచ్చిన 'పేరంబు') తర్వాత మమ్ముట్టి తమిళ సినిమాలో నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో ధనుష్ సరసన సాయి పల్లవి మరియు శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'అమరన్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాజ్‌కుమార్ పెరియసామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ధనుష్ స్వయంగా తన వండర్‌బార్ ఫిలింస్ బ్యానర్‌పై ఆర్‌టేక్ స్టూడియోస్‌తో కలిసి ఈ భారీ యాక్షన్ డ్రామాను నిర్మిస్తున్నాడు.






## మెగా ఫ్యాన్స్‌కు షాక్.. పెద్ది మూవీ రిలీజ్ వాయిదా

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ ఏడాది మార్చి 27న రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. కానీ తాజాగా అభిమానులకు బిగ్ షాకిచ్చింది మూవీ టీమ్. పెద్ది విడుదలను వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. పెద్ది మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. దాదాపు నెల రోజుల పాటు ఈ సినిమాను వాయిదా వేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. దీంతో మార్చిలో పెద్ది చూడాలనుకున్న మెగా ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ సినిమాకు బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

**దురంధర్-2 వల్లేనా?**

అయితే పెద్ది మూవీ వాయిదా వేయడంపై నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ సీక్వెల్ దురంధర్-2 మార్చి 19న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సారి దక్షిణాది భాషల్లోనూ ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పెద్దిని వాయిదా వేసి ఉంటారని నెటిజన్స్ భావిస్తున్నారు. ఇప్పటికే అడివి శేష్ నటించిన డకాయిట్ సైతం వాయిదా పడిన సంగతి తెలిసిందే.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,